# డిఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారికి ఘన సన్మానం



**వెలుగోడు, నవంబరు 23, ప్రభాతవార్త :** ఇటీవలే జరిగిన 2025 డిఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారికి మరియు రాష్ట్ర, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అభినందన సభను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వ విద్యార్థుల సంఘం గౌరవ అధ్యక్షులు, రిటైర్డ్ సీఈవో జైపాల్‌రెడ్డి, వెలుగోడు గ్రామ పంచాయితీ సర్పంచ్, పూర్వ విద్యార్థి వేల్పుల జైపాల్, చంద్రశేఖర్‌రెడ్డి, విద్యాధికారి2 నాగబ్రహ్మం, ఒకేషనల్ కాలేజీ ప్రిన్సిపాల్, అంతర్జాతీయ స్థాయి అవార్డు గ్రేత నాగస్వామి నాయక్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వెలుగోడు మండలంలో 28 మందికి డిఎస్సీలో ఉపాధ్యా పోష్టులు రావడం అభినంద నీయమన్నారు. వీరి విజయాలు మరెందరో విద్యార్థులకు స్పూర్తినిస్తా అన్నారు. విద్యాభివృద్ది కోసం నూతనంగా ఎన్నికైనా ఉపాధ్యాయులు విశేష కృషి చేయాలన్నారు. విద్యాభివృద్దితోపాటు సమాజాభివృద్ది కోసం పాటుపడాలన్నారు. ఇక పూర్వ విద్యార్తుల సంఘం విద్యాభివృద్దికి, పాఠశాల మౌళిక వసతుల కోసం చేస్తున్న ప్రశంసానీయమన్నారు. అనంతరం రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు గ్రహీత ఎస్. మక్బుల్ బాషకు, రాష్ట్ర జిల్లాస్థాయిలో ఉత్త ఉపాధ్యాయ అవార్డు పొందిన బి. ఉస్సేన్‌సాహెబ్‌కు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఎస్. మోయినుద్దీన్, జి.వి.ఎల్. నరసింహులు లకు అతిథుల చేతుల మీదుగా శాలువలు మెమోంటోలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ, జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయిలో పలు అవార్డులు సాధించిన నాగస్వామి నాయక్‌ను ఇంటర్మీడియెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం నుండి కలెక్టర్ చేతుల మీదుగా షైరింగ్ స్టార్ అవార్డు అందుకున్న షేక్ అఫీఫా తరాపసం లకు, ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎన్నికైన సాయినాయక్ లను పూలమాలలు, దుశ్శాలువలతో మెమోంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన ఉపాధ్యాయులు ముల్లాఇలియాస్, ఎస్. సైపూర్ రెహామాన్, షేక్ మన్నాన్‌బాష, మల్లికార్జున నాయక్, ఎస్. సాయికుమార్‌నాయక్, ఎం. సుప్రజ, ఎస్. శశినాయక్, బి. మంజులరాణి, విజయబాస్కర్, జి. శిరీషబాయి, జి. హేమశ్రీ, అనిల్‌రాజు, బి. రాజు నాయక్, ఎస్. జజ్‌లాన్ లను అతిథులు, భంధు మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రైతన్నా-మీకోసం ఇంటింటి ప్రచార కార్యక్రమం



**దేవనకొండ, నవంబరు23, ప్రభాతవార్త;** మంలంలో ఈనెల 24వ తేదీ నుంచి డిసెంబర్ 3వ తేదీ వరకు రైతన్నా-మీకోసం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారిణి ఉషారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం రైతు కుటుంబాలకు ప్రభుత్వం తీసుకుంటున్న నూతన చర్యలను నేరుగా చేరవేయడం, వారి సమస్యలను తెలుసుకోవడం, రాబోయే రబీ, ఖరీఫ్ సీజన్ల కోసం సరైన ప్రణాళిక రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుని నిర్వ హించడం జరుగుతుందన్నారు. మొత్తం ఏడు రోజులు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. మొదటి రోజు నుంచి 6వ రోజు వరకు రైతుల ఇళ్లకు వెళ్లి నేరుగా మాట్లాడడం, 30వ తేదీ నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు రైతుల ఇళ్ల నుంచి సేకరించిన డేటా కంపైల్ మరియు విశ్లేషణ, 7వ రోజు రైతుసేవా కేంద్రాల స్థాయిలో రాబోయే రబీ సీజన్ 2025-26, యాక్షన్ ప్లాన్‌ఫైనలైజ్ చేయడానికి వర్క్‌షాపు నిర్వహిస్తామన్నారు. అన్నిశాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటా రన్నారు. రైతుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## పంచాయతీ కార్మికుడు అనారోగ్యంతో మృతి



**మద్దికెర, నవంబరు 23, ప్రభాతవార్త;** మద్దికెర మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అరుణ్‌కుమార్ వివిధ పంచాయతీ పరిధిలో బోర్‌వెల్స్, చేతిపంపు నీరు మరమ్మతులు చేస్తూ విధులు నిర్వ హించేవాడు. అనారోగ్యంతో శనివారం అర్ధరాత్రి మృతిచెందాడు. ఈయన మృతి పట్ల సర్పంచ్ సుహాసిని, జెడ్పీటీసీ మురళిరెడ్డి, మాజీ సర్పంచ్ కె.వి. ఆర్., పంచాయతీ సలహాదారుడు బందారు అంజి, మాజీ ఇరిగేషన్ డైరెక్టర్ ఆర్‌విఎల్, టీడీపీ జిల్లా పార్లమెంట్ కార్యదర్శి గూడూరు ధనుంజయుడు, ఎమ్మార్పీఎస్ నాయకుడు రాఘవేంద్ర, జనసేన నాయకుడు శంతరాజ్ సంతాపం తెలిపారు. మృతదేహంవద్ద నివాళులుఅర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## అవుట్ సోర్సింగ్ లస్కర్ ఇస్మాయిల్ మృతి



**నందికొట్కూరు, నవంబరు 23, ప్రభాతవార్త:** కోడుమూరు డివిజన్ ఎమ్మిగనూరు సబ్ డివిజన్‌లో అవుట్ సోర్సింగ్ లస్కర్‌గా పని చేస్తున్న ఇస్మాయిల్ (58) ఆనారోగ్యంతో కర్నూలు ఆస్పత్రిలో చికిత్స పొందుతు కోలుకోలేక శనివారం రాత్రి మృతి చెందాడు. నాటి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ. రామరావు శ్రీశైలం నీటి ముంపు నిరుద్యోగులకు జీవో 98 ప్రకారం కుటుంబాలలో చదువుకున్న వారికి ఇంటికో ఉద్యోగం అంటూ జీవో జారీ చేశారు. అది జాప్యం కావడంతో జీవోను అమలు చేయాలని కోరుతు శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దాదాపు పాతికేళ్ళు సుధీర్ఘ పోరాటం చేసి ఉద్యోగాలు సాధించడంలో ఇస్మాయిల్ కీలకంగా వ్యవహరించారు. ఈ విషయం తెలిసిన వెంటనే సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి భౌతికాయాన్ని సంధర్శించి నివాళీలు అర్పించారు. ఇస్మాయిల్ మృతి శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగులకు, అవుట్ సోర్సింగ్ లస్కర్‌లకు తీరని లోటని శ్రీశైలం నిరుద్యోగ సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు, మాజీ జిల్లా కార్యదర్శి గుంపుల వెంకటేశ్వర్లు సంఘం నాయకులు అమర్‌నాథ్, నల్లమల వెంకటేశ్వర్లు మృత దేహాన్ని సంధర్శించి ఘనంగా నివాళీలు అర్పించారు. అలాగే టిడిపి నాయకులు బండి జయరాజ్, పల్లె రఘురామిరెడ్డి, పలువురు ఘనంగా నివాళీలు అర్పించారు. కుటంబ పెద్ద దిక్కు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలరు.

## వెల్దుర్తిలో ఘనంగా పుట్టపర్తి సత్యసాయిబాబా 100వ జయంతి ఉత్సవాలు



**వెల్దుర్తి, నవంబర్ 23, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో ఆదివారం పుట్టపర్తి సత్యసాయిబాబా 100వ జయంతి ఉత్సవాలు శ్రీ సత్యసాయిబాబా భజన మండలి అధ్యక్షులు తిరివీధి సాయిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం ఓంకారం, సుప్రభాతసేవ, 5.45 నిమిషాలకు సత్యసాయిబాబా చిత్రపటంతో భక్తులందరితో కలిసి నగరసంకీర్తన చేశారు. ఈ సందర్భంగా సాయిప్రసాద్ 7గంటలకు భజనమండలి మందిరం ఎదుట పతాక ఆవిష్కరణ చేశారు. తిరివీధిసాయిప్రసాద్ కుటుంబసమేతంగా సత్యసాయిబాబా పూజాకార్యక్రమం చేశారు. మహిళభక్తులచే సత్యసాయిబాబా జయంతిని పురస్కరించుకొని కేక్‌ను కట్‌చేయించారు. భక్తులందరికి అన్నదానం ఏర్పాటుచేశారు. సాయంకాలం బాబాకు మహిళభక్తులచే పవలింపు సేవ కార్యక్రమం చేశారు. ఈ జయంతోత్సవ కార్యక్రమం అధికారికంగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, జిల్లాకలెక్టర్ ప్రకటించడంతో మండల డిప్యూటీ తహశీల్దార్ గురుస్వామిరెడ్డి, వీఆర్వోలతో కలిసి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండల తెదేపా అధ క్షులు టి.ఇ. బలరాంగౌడ్, మాజీ ఎంపిపి యల్.ఇ. జ్ఞానేశ్వర్‌గౌడ్, వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి, మేజర్‌గ్రామపంచాయతీ ఇఒ లక్ష్మీనాథ్‌లు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. విశ్వశాంతి, సౌభాగ్యం, సకల జనుల సంతోషం కోసం పరితపించిన కారణజన్ముడు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా అని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయిబాబా భజనమండలి అధ్యక్షులు తిరివీధి సాయిప్రసాద్, భజనమండలి కమిటీ సభ్యులు తిరివీధికిశోర్, ఒంగోలుసాయి, సురేష్‌యాదవ్, సుధాకర్, జలప్రతాప్, రమణాచలం, సోమశేఖర్‌గౌడ్, జనార్ధన్, చిన్నివెంకటేష్, అమ్మవారిశాలశీను, సత్యసాయి పాఠశాల ఉపాధ్యాయులు మహబూబ్‌బాష, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుంటాం



**ఆదోనిలీగల్, నవంబరు23, ప్రభాతవార్త;** ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుంటామని ప్రముఖ ఎన్నారై ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కాకుబాళ్ నగేష్, పట్టణాధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్‌లో ఆదివారం ఆదోని పట్టణ ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా) ఆధ్వర్యంలో సుశ్రుత ఫౌండేషన్ వారి ఏషియన్ హైదరాబాద్ వ్యాస్కూలర్ ఆసుపత్రి, ఎన్టీఆర్ వైద్యసేవ (ఆరోగ్యశ్రీ) సహకారంతో ప్రముఖ ఎన్నారై ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కాకుబాళ్ నగేష్ సౌజన్యంతో ఉచిత రక్తనాళాల వైద్యశిబిరం నిర్వహించారు. మెగా వైద్యశిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. దాదాపు 28 మంది రోగులు హాజరయ్యారు. డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వమించి తగిన సలహాలు, సూచనలు తెలియజేశారు. అర్హులైన వారికి డాక్టర్ సలహా మేరకు రూ.4500 విలువైన కలర్‌డాప్లర్ టెస్టులు, 2డీ ఎకో టెస్ట్, రక్తనాళాల పరీక్షలు, ఎకో పరీక్షలు చేశారని అవోపా ఆదోని పట్టణాధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా తెలెఇపారు. అవోపా ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మున్సిపల్ స్కూల్ హెచ్‌ఎం మల్లికార్జున, వైద్య నిపుణులు అనిల్, సాయితేజ, సురేంద్ర, అవోపా ఆదోని పట్టణాధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా, అవోపా కార్యదర్శులు రఘు, ఉపాధ్యక్షులు ప్రతాప్, ఈరన్నశెట్టి, కోశాధికారి యాతగిరి వెంకటేశ్వర్లు, మెంబర్లు రత్నయ్య, రాధాకృష్ణ, ఆంజనేయులు, నవత వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, పి. రఘు, అవోపా మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమతాశ్రీ, శ్రీదేవి, మైత్రేయి మణి, అనిత, సంతోషి, ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

## సత్యసాయిబాబ సేవలు చిరస్మరణీయం



**పగిడ్యాల, నవంబరు 24, ప్రభాతవార్త :** సత్యసాయిబాబా సేవలు చిరస్మరణీయమనీ తహశీల్దార్ శివరాముడు, ఎంపిడిఒ శ్రీమతి సుమిత్రమ్మ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆదివారం సాయిబాబ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిచారు. ఆయన చిత్రపటానికి పూలమాలువేసి నివాళ్ళుఅర్పించారు. సాయిబాబ అనంతపురం ప్రజల దాహార్తినితీర్చడానికి చెరువులు త్రవ్వించారనీ, ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యాలను దృష్టిలోవుంచుకుని ఆసుపత్రులను ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా ట్రస్టుద్వారా దేశ, విదేశాలలో ప్రజాసేవాకార్యక్రమాలు చేపట్టడం జరిందన్నారు. ఆయన మన మధ్యలేకపోయినా సత్యసాయిబాబ ప్రారంభించిన సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయనీ తహశీల్దార్ శివరాముడు, ఎంపిడిఒ శ్రీమతి సుమిత్రమ్మ తెలిపారు. డిప్యూటీ ఎంపిడిఒ అబ్బుర్ రహీం, ఆర్ఐ రంగారెడ్డి విఆర్ఒలు, విఆర్ఏలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత సహాయ ఉపకరణాల నిర్ధారణ శిబిరం

**ఆత్మకూరు, నవంబర్ 23, ప్రభాతవార్త :** నేడు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో దివ్యాంగుల పిల్లల ఉచిత సహాయ ఉపకరణాల నిర్ధారణ శిబిరం సద్వినియోగం చేసుకునేందుకు ముందుకు రావాలని ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారులు మేరి మార్గెరేట్, ఆయూబ్ అహ్మద్‌లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా సమగ్రశిక్ష, ఏఎల్ఐ ఎంసిఒ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. శిబిరానికి వచ్చే వారు సదరం, ఆధార్, రేషన్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రాలు, యుడిఐడి కార్డు జిరాక్స్‌లు, 3పాస్‌పోటోలో తీసుకొని రావాలన్నారు. శిభిరానికి హజరయ్యే దివ్యాంగులకు రవాణ భత్యం, బోజన సదుపాయం, శిభిరం నందు ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. మండలంలోని అర్హులైన దివ్యాంగుల విద్యార్థులు ఈ శిభిరంకు హజరయ్యే విదంగా మండలంలోని ఆయా ప్రధానోపాధ్యాయులు ఐఈఆర్‌పిలు కృషి చేయాలని తెలిపారు. ఈ అవకాశం మండలంలోని దివ్యాంగులు విజయవంతం చేసే విదంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.

## శ్రీసత్యసాయిబాబా ఆశయాలను కొనసాగిద్దాం..!



**మిడుతూరు, నవంబరు 23, ప్రభాతవార్త :** భగవాన్ శ్రీసత్యసాయిబాబా ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని వక్తలు సూచించారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక మండల పరిషత్ కార్యలయంలో శ్రీ సత్యసాయిబాబ 100వ జయంతి సందర్భంగా ఎంపిడివో దశరథరామయ్య, తహసిల్దార్ శ్రీనువాసులు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతు శ్రీసత్యసాయిబాబా సత్యం, ధర్మం, ప్రేమ, అహింస, శాంతి అనే ఐదు మానవ విలువలను ప్రజలకు భోధించడం .జరిగిందన్నారు. అంతేకాక అన్ని మతాల ఐక్యతను నొక్కి చెప్పారని, ఆయన భోధించిన మానవ విలువలను ఆచరిస్తు ముందకు సాగాలని వారు ప్రజలకు పిలుపు నిచ్చారు. డిప్యూటి ఎంపిడివో, పంచాయితీ కార్యదర్శిలు, విఆర్వోలు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం



**చాగలమర్రి, నవంబరు 23, ప్రభాతవార్త:** రైతులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని టీడీపీ టిన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు, టీడీపీ యువ నాయకులు అవుల ప్రతాప్ తెలిపారు. ఆదివారం చాగలమ ర్రి పట్టణంలో బ్రహ్మంగారి మఠం ఆలయంలో కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పోస్టర్‌లను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతన్నలకు కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తు ముందుకు సాగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలను నేరవేరుస్తు ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు పెద్ద నరసింహారెడ్డి, నరేష్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అడవులు ప్రజల సంపద



**బండిఆత్మకూరు, నవంబరు 23, ప్రభాతవార్త:** అడవులు ప్రజల సంపద అని అలాంటి అడవులను అందులో వున్న వన్యప్రాణులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సిఎఫ్ మరియు ఎఫ్‌డి విజయ్‌కుమార్ అన్నారు. ఈమేరకు ఆయన బండి ఆత్మకూరు మండలంలోని అటవీశాఖ కార్యాలయాన్ని మండలంలోని వివిధ సెక్షన్‌లను అకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ మన భారత దేశంలో 17 వేల ఎకరాల్లో నల్లమల అటవీ విస్తరించి ఉందని అందులో వందలాది వన్య ప్రాణులు జీవిస్తున్నా యని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మాతో పాటు ప్రజలకు కూడ ఉందన్నారు. అడవులు పచ్చగా ఉంటేనే అందరు బాగుంటారని ఆయన సూచించారు. వచ్చేనెలలో పెద్ద పులుల గణన మరియు అడవుల స్థితిపై గణాంకం ప్రారంభమవుతుందన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు అడవుల హక్కులపై 80 పేజిల తీర్పును వెలువడించడం జరిగిందన్నారు. అందులో ఏఒక్కరైనా అడవుల్లో ప్రవేశించినా వన్య ప్రాణులను వేటాడిన జైలుశిక్ష తప్పదన్నారు. అడవుల్లోకి అక్రమంగా ప్రవేశించేవారిపై రాజకీయ జోక్యం తగదన్నారు. గతంలో వేలాది సంఖ్యలో వుండే పెద్దపులులు ఇప్పుడు వందల్లోకి వచ్చాయని దీనికి కారణం ఏవరు అనేది అలోచించాలన్నారు. అడవుల్లో వన్యప్రాణుల మనుగడకు రక్షణ కరువైందని దీనికి మేం ఎంతో చింతిస్తున్నామన్నారు. అడవుల్లో అక్రమంగా ప్రవేశించినా వన్యప్రాణులను వేటాడినా ఏవరు కూడ ప్రోత్సహించరాదన్నారు. అటవీ హక్కుల చట్టప్రకారం మా ప్రాణాలు సైతం పణంగా పెట్టి అడవులను కాపాడుతామన్నారు. బండిఆత్మకూరు మండలంలో అటవీశాఖ అధికారులు అడవులు సంరక్షణ లో బాధ్యతగా ఉండాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. బండిఆత్మకూరు అటవీశాఖ అధికారి నసీర్ ఝా, సిబ్బంది నాగరాజు, కాశిం నాయక్, హైమావతి, ప్రసన్న పాల్గొన్నారు.

## టి లింగందిన్నె గ్రామంలో కోటి సంతకాలు సేకరణ



**రుద్రవరం, నవంబరు 23, ప్రభాతవార్త:** మండలంలోని టి లింగం దిన్నె గ్రామంలో కోటీ సంతకాలు సేకరణ కార్య క్రమం నిర్వహించారు. ఆదివారం వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు హరినారాయణ ఆధ్వర్యంలో కోటీ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర భంగా వైసీపీ యువ నాయకుడు హరినారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌పరం చేస్తుండడంతో వెంటనే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రజల మద్దతు కోరుతూ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అదేశాల మేరకు కోటీ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించామన్నారు. వైసీపీ నాయకులు సింగతల మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, సుబ్బారెడ్డి, రాముడు, బాష, మనోహర్‌రెడ్డి, చుక్కా శ్రీను, ఈశ్వర్‌రెడ్డి, పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సంస్కారమైన విద్యను అందించాలి



**చాగలమర్రి, నవంబరు 23, ప్రభాతవార్త:** ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల యొక్క కలల సాకారం చేయాల్సిన బాధ్యత విద్యాసంస్థలదే అని కేవలం ర్యాంకులతో కాకుండా విద్యార్థులకు విలువలతో సంస్కారవంతమైన విద్యను అందించి సమాజానిక మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత విద్యాసంస్థల అధ్యాపకులదే అని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ చైర్మన్, శాసన మండలి సభ్యుడు మిట్టా వెంకట రామచంద్రారెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని ముత్యాలపాడు గ్రామ సమీపంలోని బర్డ్స్ హైస్కూల్ నందు కరస్పాండెంట్ పాల్ రాజారావు సహకారంతో అపుస్మా నంద్యాల జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఆళ్లగడ్డ నియోజకవర్గ యూనిట్ ప్రెసిడెంట్ అమీర్‌బాషా ఆధ్వర్యంలో అపుస్మా నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ బిజ్జం సుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యతోపాటు పాటు టెక్నిలజి రంగంలో విద్యార్థులను తీర్చిదిద్దడం క్రీడల రంగంలో కూడ శ్రద్దతీసుకొని దేశభక్తి నిర్మాణంలో తీర్చిదిద్దాలన్నారు. విద్యాసంస్థలు 80శాతం సంస్థల అభివృద్ధి కోసం ఖర్చుచేసి మంచి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రామచంద్రారెడ్డికి బర్డ్స్ సంస్థల ఆధ్వర్యంలో పాల్ రాజారావు ఘనంగా సన్మానించారు. అలాగే కీ.శే. ఆళ్లగడ్డ ప్రైవేట్ స్కూల్స్ మాజీ ప్రసిడెంట్ విబిఆర్ స్కూల్ కరస్పాండెంట్ షరీఫ్‌కు ఘన నివాళ్లు అర్పిచారు. అపుస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ పివి రమణారెడ్డి, జిల్లా వైస్ ప్రిసిడెంట్ సుధాకర్, కార్యదర్శి భాస్కర్, కోశాధికారి వుసేన్ బాషా, వైస్ ప్రసిడెంట్ నాగేశ్వర్‌రెడ్డి, కేంద్ర కమిటీ సభ్యులు శ్రీధర్ బేగ్, కరస్పాండెంట్ మహబూబ్ బాష, మల్లిఖార్జునరావు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో జేసి దంపతులు



**మహానంది, నవంబరు 23, ప్రభాతవార్త:** మహానందీశ్వరస్వామి వారి సన్నిధిలో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ దంపతులు ఆదివారం పూజలు నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ దంపతులకు ఆలయ ఏఈవో మధు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వారికి అభిషేకం, కుంకుమార్చన పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జేసి దంపతులను వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వరశర్మ, హనుమంతు శర్మల వేదాశీర్వచనం మధ్య ఏఈవో మధు దుశ్శాలువతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తహశీల్దార్ రమాదేవి, ఆర్ఐ సుబ్బారావు, సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి, నీలకంఠరాజు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య, మనోజ్, విఆర్వో చలమయ్యలు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య



**మహానంది, నవంబరు 23, ప్రభాతవార్త:** మద్యం మత్తులో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మహానంది మండలంలో చోటుచేసుకుంది. ఆది వారం మండల కేంద్రమైన తిమ్మాపురం గ్రామానికి చెందిన సున్నం మహేష్(50) అనే వ్యక్తి ఆత్మహత్యచేసుకున్నట్లు మహానంది పోలీసులు తెలిపారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భార్య ఈశ్వరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## రేషన్ డీలర్‌పై దాడి

**మంత్రాలయం, నవంబరు23, ప్రభాతవార్త;** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పరమాన్‌దొడ్డతండా గ్రామానికి చెందిన రేషన్ డీలర్‌పై కొంతమంది వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటన శనివారం రాత్రి జరిగింది. ఈ దాడిలో డీలర్ మొహంపై స్వల్ప గాయాలయ్యాయి. వివరాల మేరకు... గ్రామానికి చెందిన ప్రభుత్వ రేషన్ డీలర్ రంగస్వామి నూతనంగా రేషన్ డీలర్‌గా ఎన్నికయ్యాడు. ఇది మనసులో ఉంచుకున్న దాయాదులు డీలర్‌పై ఒక్కసారిగా దాడి చేశారు. ఈ దాడిలో డీలర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. డీలర్ మాధవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించగా ఇరువర్గాలు రాజీ అయినట్లు తెలిసింది.

## శ్రీ మఠానికి రూ.లక్ష బంగారు చైన్ విరాళం



**మంత్రాలయం, నవంబరు23, ప్రభాతవార్త;** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి విజయవాడకు చెందిన హైకోర్టు న్యాయవాది దుర్గంపూడి వేణుగోపాల్‌రెడ్డి, సుధారాణి దంపతులు ఆదివారం బంగారు చైన్‌ను విరాళంగా అందజేశారు. సుమారు రూ.లక్ష విలువైన చైన్‌ను విరాళం అందించినట్లు మేనేజర్ వెంకటేష్ జోషి విలేకరులకు తెలెఇపారు. వీరికి శ్రీమఠం అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించారు. వీరు శ్రీ మఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని మంగళహారతులు ఇచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వీరి వెంట దాతల కుమారుడు గుణశేఖర్‌రెడ్డి, కుమార్తె దేవిశ్రీ, వడ్డే నారాయణ, సూపరింటెండెంట్ అనంత్ పురాణిక్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం ఆదేశాలు పాటించరా..?



**ఆలూరు, నవంబరు 23, ప్రభాతవార్త:** కుక్కల భారీ నుండి ప్రజలను కాపాడేందుకు సుప్రీం కోర్టు కొన్ని మార్గదర్శకాలను సూచిస్తు వాటిని అరికట్టాలని ఆదేశించిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండంపై ప్రజలు సుప్రీం కోర్టు ఆదేశాలు కూడా పాటించరా అని ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రం తోపాటు గ్రామాలలో సైతం కుక్కలు(గ్రామ సింహాలు) ప్రజలపై భీభత్సం సృష్టిస్తున్నాయి. ఆలూరులో నడి రోడ్డుపై పదుల సంఖ్యలో సంచరిస్తు పాదచారులను, వాహనాదారులపై దాడికి పాల్పడు తున్నాయి. ఇటీవలే హత్తిబెళగల్ గ్రామంలో పిచ్చికుక్క ముగ్గురిపై దాడి చేయగా ఆస్పత్రి పాలయ్యారు. ప్రధానంగా పట్టణంలోని కోటవీధి, కోయనగర్, ఎన్జీవో కాలనీ, బస్టాండ్, అరికెర రోడ్డులో ప్రజలు పగలు చిన్నారులను, పాఠశాలలకు పంపాలన్న, రాత్రుల యందు బయటికి వెళ్లాలంటే హడలి పోతున్నారు. కుక్కలను నివారించేందుకు వాటికి స్టైరిలేషన్ వ్యాక్సిన్ వేసి వాటిని నిషేదించిన ప్రాంతాలకు తరలించాలని కోర్టు స్పష్టమైన ఆదేవాలు ఇచ్చిన సంభంధిత అధికారులు పట్టించుకోవం లేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి సుప్రీం కోర్టు ఆదేశాలు పాటించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## భగవాన్ సత్యసాయిబాబాని ప్రతిఒక్కరూ స్పూర్తిగా తీసుకోవాలి



**దేవనకొండ, నవంబరు23, ప్రభాతవార్త;** భగవాన్ సత్యసాయిబాబాని ప్రతిఒక ర్కరూ స్పూర్తిగా తీసుకోవాలని ఎంపీడీఓ జ్యోతి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం మండలకేంద్రమైన దేవనకొండలోని ఎంపీడీఓ కార్యాలయం లో శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా 100వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎంపీడీఓ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వం శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. సత్యసాయిబాబా అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి జయంతి వేడుకలు



**ఆళ్లగడ్డ, నవంబరు 23, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డలోని విశ్వరూపనగర్ నందు వేద ఫిజియో థెరపి డాక్టర్ నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో సత్యసాయిబాబా 100వ పుట్టిరోజు సందర్భంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధికారులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉచితంగా వైద్యశిబిరం నిర్వహించి మందులు అందజేశారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ జ్యోతిరత్నకుమారి మండల అభివృద్ధి అధికారి నూర్జహన్, స్పెషల్ అఫీసర్ హరిగోపాల్, మున్సిపల్ శానిటరీ బాలస్వామి, పట్టణ ప్రముఖ వైద్యులు రాంగోపాల్‌రెడ్డి, వార్డు ఇంచార్జీ కె రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ రైతు మృతి



**కొత్తపల్లె, నవంబరు 23, ప్రభాతవార్త:** పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిన ఓ రైతు చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన శనివారం రాత్రి మండలంలో చోటుచేసుకుంది. ఈవిషయంపై ఏఎస్ఐ రాంనాయ్ తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామానికి చెందిన బందెపు త్యాగరాజు కుమారు బందెపు వెంకటేశ్వర్లు(36) అనే వ్యక్తి సొంత పొలం 3.50 ఎకరాలతో పాటు 5 ఎకరాలు తీసుకొని మొత్తం 8 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగుచేశారు. దీనికోసం పెట్టుబడికి రూ.5 లక్షలు ఖర్చుచేశారు. అధిక వర్షాల వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పెట్టిన పెట్టుబడి కూడ రాదేమోనన్న భయంతో అప్పులు ఎలా తీర్చాలో తెలియక జీవితంపై విరక్తిచెందిన చనిపోవాలన్న ఉద్దేశంతో బందెపు వెంకటేశ్వర్లు 18న మంగళశారం రాత్రి తనపొలం వద్ద పురుగులమందు తాగి అపస్మారక స్థితిలో పడివున్నారు. అక్కడున్న కొంతమంది రైతులు కుటుంబ సభ్యులకు విషయం తెలిపారు. వెంకటేశ్వర్లు తమ్ముడు తన అన్నను చికిత్స కోసం ఆత్మకూరుప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక శనివారం రాత్రి మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి త్యాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదుచేసి విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు.

## పుట్టపర్తి సాయిబాబ ఆశీస్సులు ప్రపంచదేశాలకే ఆదర్శం

**ఆత్మకూరు, నవంబర్ 23, ప్రభాతవార్త :** పుట్టపర్తి సాయిబాబ ఆశీస్సులు ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచిందని ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి నాగజ్యోతి, ఆత్మకూరు తహశీల్దార్ రత్నరాధిక, మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, ఆలయ కమిటి బృందం, 16వ వార్డు కౌన్సిలర్ విజయ్‌చౌదరిలు అన్నారు. ఆదివారం పట్టణంలోని పుట్టపర్తి సాయిబాబ జన్మదిన వేడుకల సందర్భంగా భక్తులు, ప్రముఖులు పెద్దఎత్తున్న హాజరైయ్యారు. ముందుగా సాయిబాబ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను పురష్కరించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు, ప్రముకులకు, ప్రజలకు ఉచిత అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పుట్టపర్తి సాయిబాబ లేకపోయిన ప్రజల మధ్యలో దేవుడులగా రూపంతారం చెందిన సాయిబాబ సేవలు ఎన్నో ఉన్నాయని వివరించారు. ప్రపంచంలోనే చాటిచెప్పే విదంగా భారత దేశంలో అద్యాత్మిక సేవలో పుట్టపర్తి సాయిబాబ నిలిచారని తెలిపారు. జన్మదిన వేడుకల సందర్భంగా వందల సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజలు భక్తాదులు నిర్వహించారు.

## నేటి నుంచి రైతన్న మీ కోసం

**హాలహర్వి, నవంబరు23, ప్రభాతవార్త;** మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం నుంచి రైతన్న మీ కోసం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏఓ జిలానీబాషా ఆదివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి తిరిగి రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని రైతు వివరాలను యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. అలాగే పంటల సాగుపై అవగాహన కల్పించడం, తదితర వ్యవసాయశాఖ సంబంధించిన సూచనలు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# మారేడుమిల్లి బూటకపు ఎన్కౌంటర్లపై సమగ్ర విచారణ జరిపించాలి




**కర్నూలు, నవంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి :** దేశంలో మావోయిస్టుల పైన జరుగుతున్న బూటకపు ఎన్కౌంటర్లను, మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న దమన కాండను వెంటనే విరమించి వారితో శాంతి చర్చలు జరపాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు ఆదివారం నాడు స్థానిక సి ఆర్ భవన్ వామపక్ష నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి , ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం సిపిఎం నగర కార్యదర్శి లు, రాముడు, రాజశేఖర్, ఎస్ యు సి ఐ జిల్లా కార్యదర్శి నాగన్న, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి వెంకటస్వామి, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి సుంకనాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి గిడ్డయ్య మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా అతని భార్యతో పాటు మరో ఆరు మందిని పోలీసులు పట్టుకొని విచక్షణారహితంగా కాల్చి చంపడమే కాకుండా ఎన్కౌంటర్ అని అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటు అన్నారు మావోయిస్టులో కేంద్ర ప్రభుత్వంతో శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నామని చెబుతా ఉన్నప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అటవీ సంపదను తమ ఆయానులైన కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడం కోసం గిరిజనులకు అండగా ఉన్న మావోయిస్టులను దుర్మార్గమన్నారు, శత్రు దేశాలతో శాంతి చర్చలు జరిపే బిజెపి ప్రభుత్వం మన దేశ పౌరులై సమాజంలోని అసమానతలకు వ్యతిరేకంగా దోపిడీ లేని సమాజం కోసం హక్కులు అందరికీ కావాలని పోరాడే మావోయిస్టులను నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపడం దుర్మార్గమన్నారు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా 2026 మార్చి చివరి నాటికి మావోయిస్టులను నిర్మూలిస్తామనడం అతని అవివేకానికి నిదర్శనం అన్నారు మావోయిస్టులను చంపడం కాదని వారు లేవనెత్తిన సమస్యను పరిష్కరిస్తే నక్సలిజం రూపుమాపడానికి అవకాశం ఉంటది కానీ నక్సలైట్లను చంపిన అంతమాత్రాన నక్సలిజం చావదని అది కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా గుర్తించాలని ఆయన తెలియజేశారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపకపోతే బిజెపి నియంత్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రజా సంఘాలను పౌరహక్కులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె శ్రీనివాసులు, నగర సహాయ కార్యదర్శి సి మహేష్, జి చంద్రశేఖర్, డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అరకొర పనులతో.. జీడీపీ ప్రాజెక్టు నిర్మాణాలు

**(మొదటి పేజీ తరువాయి ) :** వల్ల డ్యాంలో ఉన్న 6 గేట్లలో ఒక్క గేటు మినహా మిగతా అన్ని గేట్లల్లో లీకేజిలు ఏర్పడ్డాయి. ఈ లీకేజీల వల్ల ప్రతి రోజు వృదాగా హంద్రీ నదికి సాగు నీరు తరలి పోతుంది. పనులను పూర్తి చేయకుండానే..

**బిల్లుల కోసం కోర్టును ఆశ్రయించిన కాంట్రాక్టర్..? :** జీడీపీ నిర్మాణాలు ఇంకా పూర్తి చేయాల్సి ఉండగా ఆ పనులను పూర్తి చేయకుండానే కాంట్రాక్టర్ బిల్లుల కోసం కోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది. ఇలా పనులు అరకొరగా సాగించడంతో నేడు ప్రాజెక్టుకు జరగాల్సిన ఆధునీకరణ పనులు అర్ధాంతరంగా ఆగిపోయే పరిస్థితి నెలకొనడంతో రైతుల ఆశలు నీరుగారి పోవడం శోచనీయం.

**నీటి పారుదల అధికారుల వైపల్యంతోనే పనుల్లో నాణ్యత లోపించాయి :** గాజులదిన్నే ప్రాజెక్టు సైడ్లో జరిగే పనులకు విడుదలైననిధులతో జరిగిన పనులల్లో నాణ్యత లోపించడానికి నీటి పారుదల అధికారుల వైపల్యంతోనే పనులు అర్ధాంతరంగా ఆగి పోయాయని ఆయా గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. ఈ పనులపై కూటమి ప్రభుత్వం విచారణ చేయించాలని ప్రాజెక్టు పరిధిలోని ఆయకటు 170ఎకరాలు చెరువులో కలుపాలని పేద రైతులు కోరతున్నారు.

## కబ్జా కోరల్లో.. నాగులచెరువు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అలాగే చెరువుల చుట్టు చెట్లు నాటించడముతో మేఘాలను అకర్షించి సకాలంలో వర్షాలు కురి రైతులు సుఖశాంతులతో జీవించే వారు అయితే ఈ చెరువు నేడు 270 ఎకరాలు నుండి కేవలము 100 ఎకరాలకు పడి పోయింది. ఎవరైతే పొడుగు చేతుల వారు ఉంటారో అలాగే దౌర్జన్య పరులై ఉంటారో అలాగే రెవెన్యు శాఖను ప్రభావితము చేస్తారో వారు ఈ చెరువు విస్తీర్ణము పూర్తిగా తగ్గించారనే అరోపనులు ఉన్నాయి. అయితే నేడు 100ఎకరాల్లో ఉన్న చెరువు చుట్టు ఉన్న కొందరు రైతులు మాత్రమే పంటలు సాగు చేసుకుంటున్నారు,.నాడు ఈ చెరువు నీరే తాగు నీటిగా వాడుకునే వారు ఈ అక్రమణతో చెరువు ఎండకాలంలో పూర్తిగా ఎండి పోతుంది. దీనితో ఎక్కువ జనాబా ఉన్న శిరువెల్లలో వేసవి కాలం వస్తే చాలా తాగు నీటి సమస్య తలెత్తుతోంది. మారుతున్న కాలానుగుణంగా చెరువుల్లో పేద వారికి బి ఫారం పట్టాలు ఇచ్చేవారు అలాంటి పట్టాలు ఎక్కడ ఉన్నాయో కూడా తెలియడము లేదు. చెరువులో ఇచ్చిన పేదలు కాకుండా దైర్జన్యకారులు వాటిని అక్రమించుకుని సాగు చేస్తు రెవెన్యు శాఖ శోద్యము చూస్తుందని విమర్శలున్నాయి.అలాగే అర్‌యస్‌అర్ నందు సర్వేనెంబరు 1106 మొత్తం 132.16 ఎకరాలు ఉండగా ప్రస్తుతము అండంగల్ 32.16 ఎకరాలు మాత్రమే కనబడుతుంది ఈ చెరువులోన ఎవరికి భిఫారం పట్టాలు ఇవ్వలేదు. సర్వేనెంబరులో 100 ఎకరాలు ఏ విదముగా మాయమైదో మరి అంటే 270 నుండి కేవలము 32.16కే పరిమితము అయిందటా? అ దేవుడికే ఎరుక అలాగే చెరువుకు సంబందించి సర్వేనెంబర్లను కూడా విచారణ చేపట్టాలని కోరుతున్నారు. ప్రస్తుతము కూటమి ప్రభుత్వం అక్రమార్కుల గుండెల్లో సింహస్వప్నముగా మారింది. దీనితో ప్రస్తుతం కలెక్టరు కబ్జాలంటే తోలుతీస్తుంది అందుకే కలెక్టరు అయిన విచారణ చేపట్టా అక్రమణ దారులు చేతిలోకి పోయిన 170 ఎకరాలు చెరువులో కలుపాలని పేద రైతులు కోరతున్నారు.

## ఘనంగా సత్యసాయి జయంతి వేడుకలు



**హాలహర్వి, నవంబరు 23, ప్రభాతవార్త;** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ సత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీడీఓ వరలక్ష్మి మాట్లాడుతూ సత్య సాయిబాబా ట్రస్ట్ ద్వారా నిరుపేద విద్యార్థులకు విద్య, వైద్యం అందించి శ్రీ సత్యసాయిబాబా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. సత్యం, ధర్మం, ప్రేమ, శాంతి, అహింస, సిద్ధాంతాలుగా సత్యసాయిబాబా నూతన అధ్యాయం ప్రారంభించారని తెలిపారు. తన మహిమలతో అన్ని మతాలు ఒక్కటే అని భక్తులకు ప్రత్యక్ష్యంగా నిరూపించారన్నారు. శ్రీ సత్యసాయిబాబా ప్రేమ సిద్ధాంతాన్ని అర్థం చేసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈఓపీఆర్‌డీ నాగరాజు, ఏపీఓ చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎపి ఫిషర్ మెన్‌కో ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ రాష్ట్ర చైర్మన్‌గా యాతగిరి రాంప్రసాద్ ఎంపి



**నంద్యాల, నవంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ ఫిషర్ మెన్ కోపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ రాష్ట్ర చైర్మన్ గా యాతగిరి రాంప్రసాద్ ను ఎంపిక చేయడం పట్ల మత్స్య కార సంఘం నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నంద్యాలలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో బెస్త సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గగ్గెర వేంకట రమణయ్య, జిల్లా అధ్యక్షులు వై. వెంకట సుబ్బయ్యలు మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం బెస్తలను గుర్తించి రాయలసీమ పరిధిలో ఇంతవరకు ఏ నాయకుడికి పదవులు అందలేదని, కూటమి ప్రభుత్వం రాయలసీమ బెస్త కులానికి చెందిన యాతగిరి రాంప్రసాద్ ను ఎంపిక చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మత్స్యశాఖ మంత్రి అచ్చెం నాయుడుతో పాటు సహకరించిన పెద్దలందరికీ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో శ్రీశైలం ఇంచార్జ్ బొల్లవరం హరిప్రసాద్ పాల్గొన్నారు.

## మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి..!



**కొత్తపల్లె, నవంబరు 23, ప్రభాతవార్తః** హాస్టల్ విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని చేయకపోతే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబరు లింగాల నాగరాజు హెచ్చరించారు. ఆయన కొత్తపల్లి మండల కేంద్రంలో ఉన్న బిసి బాలుర వసతి గృహాన్ని అకస్మికంగా ఆదివారం తనిఖీచేశారు. కూరగాయాలు, నిత్యావసర వస్తువులు బియ్యం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హాస్టళ్ళల్లో కూరగాయాలు ఎప్పటికప్పుడు తీసుకువచ్చి వండాలన్నారు. పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని, మధ్యాహ్నభోజనం ప్రభుత్వమిచ్చిన మెనులో చికెన్ కర్రి ఉండగా చారు చారు చేసి అన్నంలో కూడ కలువకుండా నీళ్ల నీళ్ల ఉందని అవేదన వ్యక్తం చేశారు. భోజన విషయంలో పిల్లలకు నిర్లక్ష్యం చేస్తే సహించమని విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనం, విద్యను అందించాలన్నారు. లేనిపంక్షంలో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.

## ఉద్యోగుల సమస్యలపై నిద్రను నటిస్తున్న ప్రభుత్వం

**– ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి**

**కర్నూలు విద్య, నవంబరు 23, ప్రభాతవార్తః**



ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలపై మేనిఫెస్టోలో అనేక హామిలను ఇచ్చిన ప్రభుత్వం వాటిని పరిష్కరించకుండా నిద్రను నటిస్తుందని ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి ఆరోపించారు. ఆదివారం ఎస్టీయు కర్నూలు జిల్లా 79వ వార్షిక కౌన్సిల్‌సమావేశం సలాం ఖాన్ ఎస్టీయు భవన్ నందు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రఘునాథరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలం పూర్తి అయిందని 12వ పిఆర్సీ కమిటీ, మధ్యంతర భృతి, ఆర్థిక బకాయిలు, పెన్షన్ సౌకర్యాలు సకాలంలో మంజూరు చేయుటపై కానీ ఏ ఒక్క సమస్యపై స్పష్టమైన హామి ఇవ్వడం లేదన్నారు. సమస్యలు వారి చెవికి చేరనట్లు నిద్రను నటిస్తుందన్నారు. పాఠశాల విద్యాశాఖ ప్రయోగాలకు నెలవుగా మారిందని తిరోగమన విద్యావిధానాలు ప్రభుత్వరంగ పాఠశాల విద్యారంగాన్ని బలహీనపరుస్తు ఉపాధ్యాయుల సంఖ్యను కుదిస్తు ప్రైవేట్ కార్పొరేట్‌కు ఉతమిచ్చేలా ప్రభుత్వ విధానాలు ఉండడం అందోళన కలిగిస్తుందన్నారు. ఉపాధ్యాయులు ఈరాష్ట్రంలో అశాంతితో అసహనంతో ఉన్నారని ఒక సానుకూల వాతావరణంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి చర్చలకు సంఘాలను పిలిచి సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎన్నికల పరిశీలకులు జి సూర్యుడు, ఎన్ రమణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి నాగరాజు, బి వెంకటేశ్వర్లు, బి నాగరాజు, బి సుంకన్న, సీనియర్ నాయకులు ఈ షన్ముఖి, సి రమేష్, హెచ్ తిమ్మన్న, షఫీ, టికే జనార్థన్, ఐ రాంమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## రౌడీషిటర్లకు పోలీస్ అధికారుల కౌన్సిలింగ్



**నంద్యాల, నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర ప్రవృతిని అరికట్టె చర్యలు తీసుకోవాలన్న జిల్లా ఎస్పీ సునీల్ సోరాన్ అదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు వారి వారి పోలీస్‌స్టేషన్ల పరిధిలోని రౌడిషిటర్లు నేర చరిత్ర కలిగిన వ్యక్తులకు నేడు కౌన్సిలింగ్‌నిర్వహించారు. కౌన్సిలింగ్‌కు హాజరయిన నేరచరిత్ర గల వ్యక్తులకు, చట్టాన్ని గౌరవించి సత్ ప్రవర్తనతో జీవించాలని అధికారులు సూచించారు. చట్టానికి విరుద్ధంగా నడుచుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమాజంలో మంచి పేరు సంపాదిస్తు కుటుంబాల భవిష్యత్తు కోసం మార్పు అవసరమని వివరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని మళ్లీనేరాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**ఆదోనిలీగల్, నవంబరు23, ప్రభాతవార్త;** ఆలూరులో డిసెంబరు 4, 5వ తేదీల్లో జరగనున్న ఎస్ఎఫ్ఐ 50వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదోని పట్టణంలో సీఐటీయూ కార్యాలయంలో జిల్లా మహాసభలకు సంబంధించిన పోస్టర్లను వారు విడుదల చేశారు. పపీ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు ఆట్లాడుతూఊ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతామన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలో సమస్యలపై చర్చించి, కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు సంజయ్, శశిధర్, జగన్, నరసింహారెడ్డి, విజయ్, రాజు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఇద్దరు క్రీడాకారుల ఎంపిక



**కర్నూలు అర్బన్, నవంబర్ 23, ప్రభాతవార్త;** :కాకినాడలో 15,16 తేదీల లో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో కర్నూలు జిల్లాకు చెందిన క్రీడాకారులు రెండు బంగారు పథకాలను, ఒకటి రజిత పథకాన్ని, 10 కాంస్య పథకాలను సాధించుకు వచ్చారు. ఈ సందర్భంగా షరీన్ నగర్ లో ఉన్న వెంకటేష్ టైక్వాండో సెంటర్ లో ఆదివారం జరిగిన సత్కార సభకు ముఖ్యఅతిథిగా భారత సెపత్రక సంఘం ఉపాధ్యక్షులు జి. శ్రీనివాసులు పాల్గొని పథకాలు సాధించిన క్రీడాకారులను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పోటీలకు పరిమితం కాకుండా జాతీయస్థాయి పోటీలకు ఎదగాలని, మన జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. మన జిల్లా నుండి జాతీయస్థాయి పోటీలకు ఇద్దరు క్రీడాకారులు ఎంపిక కావడం సంతోష దగ్గ విషయం అన్నారు. పథకాలు సాధించే క్రీడాకారులకు ఉన్నత స్థాయి విద్యలతో పాటు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన శిక్షకులు వెంకటేష్, నాగన్న, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టపర్తి సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు



**రుద్రవరం, నవంబరు 23, ప్రభాతవార్తః** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా పుట్టపర్తి సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు పలుశాఖల అధికారుల సమక్షంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా మార్కెటింగ్ అధికారి, మండల స్పెషల్ అఫీసర్ ఎస్ రహిమాన్, తహశీల్దార్ దోని అల్‌ఫ్రెడ్ హాజరయ్యారు. పుట్టపర్తి సత్యసాయిబాబా చిత్రపటానికి వారందరు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు పుట్టపర్తి సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు. ఈకార్యక్రమంలో పర్యవేక్షన అధికారి సుబ్రమణ్యం, సీనియర్ అసిస్టెంట్ షద్రక్‌బాబు, విఆర్వో అంకాలయ్య, విఆర్ఏలు భాస్కర్, నరసింహా, ఉశేన్, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలి

**– మంత్రిగా ఉంటూ ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోని నారాయణ యాజమాన్యం**



**కర్నూలు విద్య, నవంబరు 23, ప్రభాతవార్తః** నిబంధనలకు విరుద్దంగా నడుపుతున్న నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయకపోతే పోరాటం చేస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న హెచ్చరించారు. విద్యార్థులకు మానసిక ఒత్తిడి తెస్తున్న నారాయణ విద్యాసంస్థలపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. అఖిలభారత విద్యార్థి సమాఖ్య నగర సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిబంధనలకు విరుద్దంగా ఆదివారం రోజు కూడ కళాశాలలను నడుపుతున్న నారాయణ కళాశాలలో విద్యార్థులను స్వతంత్రంగా బైకాట్‌చేసి ఇళ్ళకు పంపించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు డి సోమన్న మాట్లాడుతూ ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కళాశాలలను పెడుతూ విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న నారాయణ విద్యాసంస్థలపై అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఒక ప్రభుత్వంలో ఉన్నటువంటి మంత్రికి సంబంధించినటువంటి విద్యాసంస్థల్లోనే ప్రభుత్వ నింబంధన, చట్టాలను పట్టించుకోకపోవడం చాల సిగ్గుచేటన్నారు. అనుమతులు లేకుండా కాంప్లెక్స్‌ల్లో, పార్కింగ్ ప్లేస్ లేకుండా, ప్లే గ్రౌండ్ లేకుండా నడుపుతున్న నారాయణ విద్యాసంస్థలను తక్షణమే సీజ్‌చేయాలని లేనిపక్షంలో కళాశాలల ఎదుట, ఆర్ఐఓ అఫీసు ఎదుట ఉద్యమాలు చేపడతామన్నారు. నగర అధ్యక్షులు ఎస అభి, సి అశోక్, జిల్లా మాజీ కోశాధికారి మునిస్వామి, నగర నాయకులు అఖీల్ వంశీ, అరవింద్ పాల్గొన్నారు.

## చిరుతపులి నుంచి ప్రజలకు రక్షణ కల్పించండి



**క్రిష్ణగిరి, నవంబర్ 23, ప్రభాతవార్త :** చిరుతపులి నుంచి ప్రజలను రక్షి ంచాలని బోయబొంతిరాళ్ల సర్పంచు రవిమోహన్,గ్రామ స్తులు అటవీశాఖ అదికారులకు ఆదివారం రోజు పిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ తమ గ్రామస్తులు పొలాలకు మరియు రోడ్ల వెంబడి వె ళుచున్నప్పుడు చిరుతపులిని చూశారన్నారు.రోజువారి వ్యవసాయ పనుల నిమిత్తం,గొర్రెలుమేకలు మేపడానికి అడవికి వెళ్తారన్నారు.శుక్రవారం రాత్రి బోయబొంతిరాళ్ల నుంచి డోన్‌కు కారులో వెళుచుంటే బోయన్న కొండ సమీపంలో రోడ్డు దాటుతూ కనిపించదన్నారు.ఇలా చిరుతపులుల భయానికి రోడ్ల వెంబడి రాత్రి పూట పయనించాలన్న ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఎళ్లాల్సి ఉంటుందన్నారు. ఇప్పడికైనా అటవీశాఖ అదికారులు చిరుతపులులను బందించి ప్రజలకు రక్షణ కల్పించాలని అటవీశాఖ అధికారులు డిప్యూటి రేంజర్ ఓబులేశు,బీట్‌ఆపీసర్ ప్రతాప్, కాళిదాసులకు విన్నవించారు.

## పాత్రికేయులకు ఉచిత వైద్య శిబిరం డీఐపీఆర్

**– కిమ్స్ కర్నూలు సంయుక్త నిర్వహణ**

**కర్నూలు, హాస్పటల్ నవంబర్ 23, ప్రభాతవార్త :**



ప్రభాతవార్త జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా డీఐపీఆర్, కిమ్స్ కర్నూలు సంయుక్తంగా జోహరాపురం రోడ్డులోని కిమ్స్ ఆస్పత్రిలో పాత్రికేయులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ అరుణ కురుకుంద నేతృత్వంలో కార్డియాలజీ నిపుణులు పాల్గొని బీపీ, మధుమేహం, ఈసీజీ, 2డి ఎకో, లిపిడ్ ప్రొఫైల్ సహా పలు పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. తరువాత వైద్యుల నుంచి ఉచిత కన్సల్టేషన్ అందించారు. తేడాగా వచ్చే ఫలితాలపై అవసరమైన అదనపు పరీక్షలకు 50 రాయితీ ప్రకటించారు. పాత్రికేయులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని డైరెక్టర్ డా. సుధాకర్, సీఓఓ డా. సునీల్ శేపూరి సూచించారు. భవిష్యత్తులో పాత్రికేయుల కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక శిబిరాలు కూడా నిర్వహిస్తామని తెలిపారు.

## అమడాల్లో అయుర్వేద ఉచిత వైద్యశిబిరము 200మంది ఉచితంగా మందులు పంపినీ



**కోవెలకుంట్ల, నవంబరు 23, ప్రభాతవార్త :** మండల పరిదిలోని అమడాల గ్రామంలో ఉచిత అయుర్వేద వైద్యశిబిరము నిర్వహించడముతో ప్రజలు క్యాకట్టిన మరీ వైద్యము చేయించు కున్నారు. అదివారము కోవెలకుంట్ల మండలంలోని బిజినవేముల, అమడాల గ్రామాలకు సంబందించి అమడాల్లో ఉచిత అయుర్వేద శిబిరము అయుర్వేద యంపిడి డాక్టరు సి.సురేష్‌బాబు, డాక్టరు చెన్నకేశవలు ప్రజలకు ఉచిత వైద్యము చేశారు అశిబిరములో అన్నిరకాల జబ్బులకు వారు వైద్యము చేశారు ఈశిబిరములో దాదాపు 200మందిదాకా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వీరందరికి వారి వారి జబ్బులను పరీక్షించి ఉచితంగా మందులను కూడా అందించారు..

## సెల్ టవర్ నిర్మాణం ఆపాలి

**ఎమ్మిగనూరు రూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త :**



సెల్ టవర్ నిర్మాణం ఆపాలని పట్టణంలోని శిల్పా ఎస్టేట్ కాలని ప్రజలు డిమాండ్ చేశారు. కాలనీ ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్,సబ్ కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ తో పాటు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు పిర్యాదు చేయడం జరిగింది.అయినప్పటికీ సెల్ టవర్ నిర్మాణం అలాగే కొనసాగించడం చాలా బాధాకరమని వాళ్లు అవేదన వ్యక్తం చేశారు. సెల్ టవర్ ఏర్పాటు వలన రేడియేషన్‌కు గురై ప్రమాదం ఉంది. కాబట్టి జిల్లా అధికారులు,మున్సిపల్ కమిషనర్,తహశీల్దార్,ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి స్పందించి సెల్ టవర్ నిర్మాణం ఆపాలని వారు కోరారు.

## మానవ విలువలను భోధించిన మహానీయుడు శ్రీసత్యసాయిబాబా



**నందికొట్కూరు,నవంబరు 23,ప్రభాతవార్త:** శ్రీ సత్యసాయిబాబా సత్యం ధర్మం శాంతి ప్రేమ అహింస అనే ఐదు మానవ విలువలను భోధించిన మహానీయుడు అని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన శ్రీసత్యసాయిబాబా 100వ జయంతి వేడుకలను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరయిన ఎమ్మెల్యే శ్రీసత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు మానవరూపంలో కారణ జన్ముడుగా ఆయన అవతరించి అన్ని మతాల ఐక్యతను చాటి శాంతి ప్రేమ అహింస ధర్మం సత్యం భోధనలు చేశాడని, అంతేకాక రాయలసీమలో నీటి సమస్యను పరిష్కారించి అపరభగీరథుడుగా, ఉచిత విద్య, వైద్య అంధించి, ప్రజలకు అండగా నిలిచిన మహానీయుడని అని ఆయన కొనియాడారు. మానవులందరు శ్రీసత్యసాయిబాబాను స్మరించుకుంటు ఆయన బాటలో నడిచి ఐదు మానవ విలువలను ఆచరించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఎంపిడివో సుబ్రమణ్యంశర్మ, తహాసిల్దార్ బి.శ్రీనువాసులు, మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి, విఆర్వోలు, టిడిపి కౌన్సిలర్ బాస్కరశిధర్, జగన్, నరసింహారెడ్డి, విజయ్, రాజు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం

**ఎమ్మిగనూరు రూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త :**

అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం ఉందని తెదేపా మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ మల్లయ్య తెలిపారు.ఆదివారం ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు, రైతులకు అండగా నిలబడి అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందని అలాగే రైతులకు పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ కింద సంవత్సరానికి ఇరువైవేల రూపాయలు, మహిళలకు ఉచిత ప్రయాణం, అవ్వ తాతలకు పెన్షన్ అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని వారు అన్నారు. నియోజకవర్గంలోని రెండవ విడత కింద 38,318 మంది రైతులకు రూ 25.78 కోట్లు రైతు ఖాతాలో జం చేయడం జరిగింది. బివి జయ నాగేశ్వర రెడ్డి కృషితో త్రాగు, సాగు నీరు,ఆర్డీఎస్ కుడి కాలువ,పేదలకు ఇంటి స్థలాలు, పక్కా ఇల్లు ఇస్తామని తెలిపారు.

## ప్రశాంతవాతావరణంలో బొడ్రాయి ప్రతిష్ట వేడుకలు



**రుద్రవరం, నవంబరు 23, ప్రభాతవార్తః** మండల పరిధిలోని చిలకలూరు గ్రామంలో ఆదివారం ప్రశాంతవాతావరణం బొడ్డురాయి ప్రతిష్ట వేడుకలు జరిగాయి. ఎన్నో సంవత్సరాల క్రితం గ్రామంలోని నడిబొడ్డులో ఏర్పాటుచేసిన బొడ్డురాయి పూర్తిగా దెబ్బతినడంతో ఆ రాయి తొలగించి కొత్తగా బొడ్డు రాయిని గ్రామస్థులు ఏర్పాటు చేశారు. ముందస్తుగా మంగళవాయిద్యాలతో బొడ్డురాయిని గ్రామంలోని పలువీధుల వెంట ఊరేగింపుచేసి పండితుల మంత్రోచ్చరణల మధ్య బొడ్డురాయి ప్రతిష్ట వేడుకలు దిగ్విజయంగా గ్రామస్థులు నిర్వహించారు. బొడ్డురాయి పునఃప్రతిష్ట వేడుకల సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ మహమ్మద్ రఫీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## భక్తుల ఇలవేల్పు శ్రీ ముత్యాలమ్మవ్వ..

**– శ్రీ ముత్యాలమ్మవ్వకు ప్రత్యేక పూజలు చేసిన భక్తులు**



**మద్దికెర, నవంబరు 23, ప్రభాతవార్త;** గుంతకల్ జి.కొట్టాల గ్రామంలో వెలిసిన శ్రీ ముత్యాలమ్మవ్వకు ఆదివారం వారపు పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కోరికలు నెరవేరిన వారు బోనాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయ నిర్వాహకులు, పూజారి ముత్యాల గంగరాజుస్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, పూజారి ముత్యాల గంగరాజుస్వామి మాట్లాడుతూ ఆది, మంగళ, శుక్రవారాల్లో ముత్యాలమ్మవ్వ వారికి భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయంలో శ్రీ సత్యసాయిబాబా శత దినోత్సవం



**మద్దికెర, నవంబరు23, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారంనాడు శ్రీ సత్యసాయిబాబా శత దినోత్సవం సందర్భంగా బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పారా ప్రసాద్, ఆర్ఐ రాందాస్, వీఆర్వో రంగస్వామి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే శ్రీ విద్యాసాయి కళాశాలలో సత్యసాయిబాబా శత జయంతి దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ సునీత, కరస్పాండెంట్ యజ్ఞం మాధవ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయిబాబా జయంతి వేడుకలు



**మంత్రాలయం, నవంబరు23, ప్రభాతవార్త;** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో శ్రీ సత్యసాయిబాబా జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ నూర్జహాన్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు చేపట్టారు. ఈ వేడుకలకు ప్రత్యేకాధికారి భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సత్యసాయి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన గురించి అందరికీ తెలియజేశారు. ప్రభుత్వం సత్యసాయిబాబా జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం అందరికీ గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ రామాంజినేయులు, తహసీల్దార్ రమాదేవి, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి క్షేత్రంలో గ్రంథాలయం ఏర్పాటుచేయాలి



**వెల్దుర్తి, నవంబర్ 23, ప్రభాతవార్త :** కలియుగ దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి పుణ్యక్షేత్రంలో గ్రంథాలయాలు ఏర్పాటుచేయాలని ఆధ్యాత్మికవేత్త, హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హారిసంహానాయుడు కోరారు. ఈ సందర్భంగా హరిసింహానాయుడు మాట్లాడుతూ సర్వదర్శనానికి వెళ్లే సమయంలో సెల్‌ఫోన్‌కు అనుమతులు లేవు.ఆ సమయంలో టీవీలు చూడడం కంటే గ్రంథాలయాలు ఏర్పాటుచేస్తే భక్తులు పవిత్రగ్రంథాలు, ఆధ్యాత్మిక పుస్తకాలను చదివి దైవచింతన గురించి తెలుస్తుందన్నారు. ఆధ్మాత్మిక గురువులు వ్రాసిన గ్రంథాలు,పుస్తకాలు అక్కడ ఉంచితే అది చదవడం వలన భక్తితో పాటు విజ్ఞానం పెరుగుతుందన్నారు.మన సంస్కృతి,సంప్రదాయాలు తెలుసుకోవచ్చన్నారు. ఇతిహాసాలు, పురాణాలు సైతం అక్కడ ఉంచితే ప్రపంచ వ్యాప్తంగా వచ్చే లక్షలాదిమంది భక్తులు వాటిని చదివి తెలుసుకుంటారన్నారు. ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, విద్యాశాఖామంత్రి నారాలోకేష్ ఈ విషయంపై ఆలోచించి గ్రంథాలయం ఏర్పాటుచేయాలని ఆయన వేడుకున్నారు.

# భగవాన్ సత్యసాయి బాబా చేసిన.. సేవలు శాశ్వతం

**: కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు**

**కర్నూలు, నవంబర్ 23 ప్రభాతవార్త ప్రతినిధి :** భగవాన్ సత్యసాయి బాబా గారు ప్రాజెక్ట్ ల నిర్మాణం పరంగా, వైద్య కళాశాలలు, విద్యా సంస్థల ఏర్పాటు పరంగా చేసిన సేవలు శాశ్వతం అని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు.. ఆదివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా వేడుకలు నిర్వహించారు..ఈ సందర్భంగా కర్నూలు ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడం సంతోషంగా ఉందన్నారు.. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అనంతపురం జిల్లాలోని పుట్టపర్తిలో జన్మించారన్నారు.. అనంతపురం జిల్లా రాజస్థాన్ లాగా ఎడారి ప్రాంతంగా మారిపోతుందనే సమయంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా గారు జన్మించి ప్రాజెక్ట్ లను నిర్మించి, వైద్య కళాశాలలు, విద్యా సంస్థలు నిర్మాణం చేసి అనంతపురం జిల్లాను అని విధాలుగా అభివృద్ధి చేసారన్నారు.. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా అనంతపురం జిల్లాకు చేసిన సేవలు విస్తారమైనవి, శాశ్వతమైనవి, కోట్లాది మందికి ఉపయోగపడేవి అన్నారు. ఆయన సేవా కార్యక్రమాలు అనంతపురం జిల్లాలో విద్య, వైద్యం, నీటి సరఫరా, ఆధ్యాత్మిక పర్యాటకం వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాయన్నారు. సాయి సంస్థల ద్వారా ప్రపంచవ్యాప్తంగా విద్యా, వైద్యం, మానవత, ఆధ్యాత్మిక మరియు సామాజిక సేవలను అందించారన్నారు.. ఇవి బాబా గారి బోధనలైన సత్యం,



ధర్మం, శాంతి మరియు ప్రేమ అనే నాలుగు సూత్రాల నుండి ప్రేరణతో నిర్వహించబడుతునాయన్నారు.. ప్రపంచ వ్యాప్తంగా 166 దేశాల్లో సాయి సేవా సంస్థలు ఉన్నాయన్నారు... మనందరం కూడా బాబా గారిని ఆశయాలను పాటించాలన్నారు.. ట్రస్ట్ సభ్యులు అందరికి మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, వారి నుండి సహాయ సహకారాలు జిల్లాకు ఎపుడు ఉండాలని కోరారు..జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ ప్రేమే మన మతం, ప్రేమే మన కులం అని భగవాన్ సత్యసాయి బాబా గారు చెప్పడం జరిగిందన్నారు... బాబా సేవా సమితి వారు నిస్వార్థ, అంకితభావంతో సేవలు అందిస్తారనే విషయాలను వినడం జరిగిందన్నారు.. అనంతపురంలో భగవాన్ సత్యసాయి బాబా గారు ఏర్పాటు చేసిన విద్యా సంస్థలను, వైద్యశాలను స్వయంగా సందర్శించడం జరిగిందన్నారు... అనంతపురం జిల్లా మొత్తం కరువు ప్రాంతంగా ఉండేదని అటువంటి తరుణంలో బాబా గారు ప్రాజెక్ట్ లను తీసుకొని వచ్చి ప్రజల నీటి సమస్యను తీర్చారన్నారు.. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే 5 సూత్రాల మీద బాబా గారు జీవితాన్ని గడపడం జరిగిందన్నారు.. మనం అందరం కూడా వాటిని పాటించాలన్నారు.. రాయలసీమ ప్రజలు కొంచెం ఏమైనా సహాయం చేసిన జీవితాంతం గుర్తు పెటుకుంటారన్నారు.. కర్నూలు లో నిరక్షరాస్యత కొంచెం ఎక్కువగా ఉందని, అక్షరాస్యత పెంచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. అందుకు గాను ఆర్గనైజేషన్ వారు కూడా సహకరించాలని కలెక్టర్ కోరారు... భగవాన్ సత్యసాయి బాబా గారు చెప్పిన సందేశాలు మనందరం పాటించాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, సెట్కూర్ సీఈవో వేణు గోపాల్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, డి సి హెచ్ ఎస్ డా.జాఫ్రుల్లా, మలేరియా అధికారి నూకరాజు , ట్రస్ట్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, కన్వీనర్ అశోక్ కుమార్, పీ.లక్ష్మీ సరోజ, ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

# అర్ధరాత్రి వరకు ప్రజల సేవలో..మంత్రి బిసి

**నంద్యాల, నవంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి :** మంత్రి హోదాలో ఉన్న వ్యక్తులు రాత్రి 7,8 గంట వరకు మాత్రమే సమస్యలను విని స్పందించి వాటికి సాధ్యమైతే పరిస్కారము చూస్తారు కాని ఇక్కడ ప్రజల సమస్యలు ఏకంగా అర్ధరాత్రి అయినా వింటునే అవి న్యాయబద్ధమైనవిగా బావిస్తే అ రాత్రే వాటిని పరిస్కారము చూపిస్తు సేవకు వేలాయరా అనే పదానికి అర్థము చూపిస్తున్న మంత్రి బిసి జనం మెచ్చిన నాయకుడు అయ్యాడని అని ప్రజలుఅంటున్నారు. రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి మంత్రిహోదాలో ఎంత బిజీ బిజీగా ఉన్న కూడా సమయంలో దొరికితే చాలు తన నియోజక వర్గంలోకి ఇచ్చి వాలి పోతున్నారు. అ సమయంలో అయన కోసం వేచి ఉన్న జనం కోసం విసుగు అలసట అనేది లేకుండా రాత్రి 12గంటల వరకు కూడా వారి సమస్యలను వింటున్నారు. అలాంటిదే శనివారము అర్ధరాత్రి అదివారము ఉదయము రెండు రోజులు కూడా రాత్రి అయన తన నియోజకవర్గంలో ప్రజాదర్బారు నిర్వహించారు. రెండు రోజులు కూడా అర్ధరాత్రి 12గంటల





వరకు సమస్యపై వచ్చిన ప్రజలను చూసి వారికి పరిస్కారము చూపించారు. రాత్రి అయన నియోజక వర్గంలోకి చేరుకునే లోపే అయన చాంబరు వద్ద అయన కోసం వేచి ఉన్న తన ప్రజలను చూసి ఒక్క సారి చలించి సమస్యలు వింటు రాత్రి 12గంటల వరకు వారి సమస్యలకు పరిస్కారము చూపించారు.అక్కడి సమస్యలను అక్కడే పరిష్కారము చేయడమంటే అశామాశా కాదు అందుకే అతనిని జనం మెచ్చిన నాయకుడు అంటున్నారు. ముస్లీంల సమస్యలకు పరిస్కారం చూపిస్తాకోవెలకుంట్ల పట్టణానికి చెందిన ముస్లీంల నాయకుడు మాజీ జిల్లా పరిషత్ కోఅఫషన్ సభ్యులు యస్ఎ గఫూర్ సారథ్యంలో మంత్రి బిసి జనార్ధనరెడ్డి కలిశారు పట్టనానికి చెందిన దాదాపు 200మంది ముస్లీంలు పెద్దలు అయను కలిశారు. వారికి సంబందించిన ఖబర్స్థారన్ మశీదును అబివృద్ది చేయిలంటూ మంత్రికి వినతి పత్రము అందించారు.దీనితో మంత్రి సాను కూలంగా స్పందించి వాటికి సంబందించిన అదికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కరిం చాలని అదేశాలు జారీ చేశారు.

## ప్రభాతవార్తకు స్పందన

**– గంగ 23వ ఉపకాల్వకు గండిపై స్పందించిన అధికారులు**



**రుద్రవరం, నవంబరు 23, ప్రభాతవార్తః** 23వ ఉప కాల్వ కరకట్ట కోతకు గురై గండిపడిన సంఘటన ఈనెల ఈనెల 21న వెలువడిన వార్తపై గంగ అధికారులు స్పందించి గండిపడిన కాల్వకు గొనెసంచుల్లో కూలీల సహాయం తో మట్టిని నింపు గండికి ఆనకట్టగా ఏర్పాటు చేసి రైతుల పంటపొలాలపై నీరు వరద పోటును ఆదివారం అరికట్టారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తు స్పందించిన గంగ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగు పేటలో చోరీ..

**: వెండి బంగారము, రూ 50వేలు నగదు చోరీ**

**: యజమాని దాచిఉంచిన తాళంతోనే బీరువా ఓపన్**





**నంద్యాల, నవంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణంలో తెలుగు పేట విచిత్రమైన చోరీ జరిగింది. వివరాలలోకి వెల్లితే నంద్యాల ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ పరిదిలోని తెలుగు పేటలో సుబ్రమణ్యం అనే వ్యక్తి శనివారం రాత్రి ఇంటిపైబాగాన నిద్రించి అదివారం తెల్లవారుజామున కిందకు వచ్చారు అక్కడ ఇంటిలో వస్తువులు చెల్లాచెదరుగా ఉండటం గమనించి బీరువా ఉన్న చోటకు వెళ్లి చూశారు. బీరువా తెచి ఉన్న తీరును గమనించారు.విచిత్రమే ఏమంటే ఇంటియజమాని సుబ్రమన్యము రాత్రి నిద్రించడానాకి వెళ్లుతూ బీరు తాళం దాచారంటా అయితే దొంగలు అయన దాచిన తాళంతోనే బీరును తెరచి అందులో ఉన్న పావు కేజి వెండి బంగారము 50000 నగదను ఎత్తుకెళ్లారని ఒకటవ పట్టణ పోలీసుకు పిర్యాదు చేశారు దీనితో పోలీసులు క్లూటీంను రప్పించి వివరాలో సేకరించారు.

## శ్రీభీమలింగేశ్వరస్వామిదేవస్థానం చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం

**– దేవస్థానం అభివృద్ధికి పూర్తిగా సహాకరిస్తాం : మంత్రి**

**నంద్యాల హాస్పటల్,నవంబరు 23,ప్రభాతవార్త:** నియోజకవర్గానికి ఆధ్యాత్మిక కేంద్రమైన చారిత్రాత్మక శ్రీభీమ లింగేశ్వరస్వామి (మూలమఠం)దేవస్థానం పాలకమండలి చైర్మన్‌గా పసుపులేటి నారాయణ వేద పండితుల ఆశీర్వచనాల మధ్య శుభ ముహూర్థంలో అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర న్యాశాఖ మరియు మైనార్టీ సంక్షేమశాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్,ప్రముఖ న్యాయవాది టిడిపి రాష్ట్ర కార్యదర్వి రామచంద్రరావు హాజరయ్యారు. నూతన చైర్మన్ అభినంధించారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతు పవిత్రమైన శ్రీభీమలింగేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున నా పూర్తి సహాకారం తోడ్పాటు ఎల్లప్పుడు ఉంటుందని, నూతన చైర్మన్ పసుపులేటి నారాయణ నాయకత్వంలో ఆలయంలో భక్తులు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆశిస్తున్నానని తెలిపారు. నూతన చైర్మన్ మాట్లాడుతు తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి మరియు మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ప్రత్యే కృతజ్ఞతలు తెలిపారు,.భక్తుల సౌకర్యం కొరకు దేవస్థానంలో అన్ని సౌకర్యాలను యుద్ధప్రాదిపదికన పూర్తి చేస్తామని స్వామి వాఆరి ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి చిత్తశుద్దితో కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాణ్యం రామయ్య, కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్‌లాల్, ప్రముఖ పారిశ్రామిక వేత్త రాజారాం, జిల్లెల శ్రీరాములు, చలంబాబు, కామిని మల్లికార్జున, చిన్నంశెట్టి, శ్రీనువాసులు, మిద్దె ఉసేని, మరియు పాలక మండలి సభ్యులు, ఆలయ అధికారులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాలలో.. శాంతి భద్రతలే లక్ష్యం..!

**: ముగ్గురు బెల్టుషాఫ్‌ల నిర్వహకులపై కేసు నమోదు**

**: మద్యం సేవించి వాహనాలు నడుపుతే కేసులు తప్పవు**

**: ఆత్మకూరు అర్బన్ సిఐ డి.రాము, ఎస్ఐ వెంకటనారాయణరెడ్డి**



**ఆత్మకూరు, నవంబర్23, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో శాంతిభద్రతలే లక్ష్యంగా పోలీసుశాఖ పనిచేస్తుందని ఆత్మకూరు అర్బన్ సిఐ డి.రాము, ఎస్ఐ వెంకటనారాయణరెడ్డిలు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అమలాపురం గ్రామంలో కార్డెన్‌సెర్ చ్ ఆఫరేషన్‌లో భాగంగా అనుమానితంగా ఉన్న వ్యక్తుల ఇళ్ళను సోదాలు నిర్వహించి అక్రమంగా బెల్టుషాఫ్‌లు నిర్వహిస్తున్న వ్యక్తులపై పోలీసుల నిఘా ఉంచి గ్రామంలో దాదాపు బోయ మీనాక్షి వద్ద 16 క్వాటర్ బాటిళ్లు తెలుగు రాజశేఖర్ దగ్గర 9 బీర్ బాటిలు, 180 క్వాటర్ బాటిల్లు పుల్లమ్మ అనే మహిళ వద్ద 10 క్వాటర్ బాటిల్లను సీజ్ చేసి ముగ్గురుపై కేసు నమోదు చేయడం జరిగిందని అర్బన్ సిఐ రాము విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ సునిల్ షెరాన్, ఆత్మకూరు డిఎస్పీ ఆర్.రామాంజి నాయక్ ఆదేశాలతో గ్రామీణ ప్రాంతాలలో అసాంఘిక కార్యకలపాలకు పాల్పడుతున్న వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచి అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తున్న అక్రమార్కులపై పోలీసులు ఉక్కుపాదం మోపడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో శాంతి భద్రతలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వివరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించే విదంగా ప్రజలు తమ వాహనాలను అతివేగంగా వెల్లకుండా నడపాలని సూచించారు. సెల్‌పోన్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలను నడుపుతే కఠినమైన చట్టాలు అమలు చేసి శిక్షకు అర్హులు



అవుతారని వివరించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన గ్రామ ప్రజలకు కల్పించారు. సెల్‌పోన్‌లకు వచ్చే మెసెజ్‌లకు స్పందించకుండా ఉండాలని వివరించారు. తప్పుడు మెసెజ్‌లను గుర్తించి అలాంటి వాటిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. శాంతి భద్రతలే లక్ష్యంగా ఉంచుకోని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా పోలీసుశాఖ పనిచేస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నాటుసారా, బెల్టుషాప్‌లు నిర్వహించే వారిపై గ్రామ ప్రజలు నిఘా ఉంచి పోలీసులకు సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచి అక్రమ వ్యాపారులపై దాడులు చేసి కేసులు నమోదు చేస్తామని గ్రామీణ ప్రాంత ప్రజలకు అర్బన్ సిఐ రాము తెలియజేశారు.

## మానవ విలువలను భోధించిన మహానీయుడు.. శ్రీసత్యసాయిబాబా

**నందికొట్కూరు, నవంబరు 23, ప్రభాతవార్త:** శ్రీ సత్యసాయిబాబా సత్యం ధర్మం శాంతి ప్రేమ అహింస అనే ఐదు మానవ విలువలను భోధించిన మహానీయుడు అని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన శ్రీసత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలను స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన ఎమ్మెల్యే శ్రీసత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు మానవరూపంలో కారణ జన్ముడుగా ఆయన అవతరించి అన్ని మతాల ఐక్యతను చాటి శాంతి ప్రేమ అహింస ధర్మం సత్యం భోధనలు చేశాడని, అంతేకాక రాయలసీమలో నీటి సమస్యను



పరిష్కారించి అపరభగీరథుడుగా, ఉచిత విద్య, వైద్య అంధించి, ప్రజలకు అండగా నిలిచిన మహానీయుడని అని ఆయన కొనియాడారు. మానవులందరు శ్రీసత్యసాయిబాబాను స్మరించుకుంటు ఆయన బాటలో నడిచి ఐదు మానవ విలువలను ఆచరించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమలో ఎంపిడివో సుబ్రమణ్యంశర్మ, తహాసిల్దార్ బి.శ్రీనువాసులు, మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి, విఆర్వోలు, టిడిపి కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫసల్ బీమాపై.. అన్నదాతలు అయోమయం..!

**- ప్రీమియం చెల్లింపుపై లేని సమాచరం**

**- ఆందోళనలో రైతాంగం**

**ఫసల్ బీమాపై ప్రభుత్వం మౌనం వీడడం లేదు. ఖరీఫ్, రబీ సీజన్ ప్రారంభానికి ముందే అధికారికంగా ఏ పంటకు రైతు ప్రీమియం చెల్లించాలనే స్పష్టత ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంది. అయితే రబీ సీజన్ అక్టోబర్ 20వ తేదీ నుంచి మొదలై నెల గడిచినా ఇప్పటివరకు వ్యవసాయ శాఖ అధికారులు బీమా ప్రీమియం వివరాలు వెల్లడించలేదు. దీంతో అన్నదాతలకు ఎదురుచూపులు తప్పడం లేదు.**



**హాలహర్వి, నవంబరు23, ప్రభాతవార్త;** హాలహర్వి మంలంలో ఆయా గ్రామాల్లో రబీ సీజన్‌లో పప్పుశనగ, జొన్న, ఆముదం, కంది, పత్తి తదితర పంటలు దాదాపు 10 వేల హెక్టార్లలో వివిధ పంటలను రైతులు సాగు చేశారు. అయితే ఖరీఫ్ సీజన్‌లో గానీ, రబీ సీజన్‌లో ప్రీమియం చెల్లింపు వివరాలు అధికారులు వెల్లడించలేదని రైతులు చెబుతున్నారు. సాధారణంగా ఖరీఫ్, రబీ సీజన్ ప్రారంభానికి ముందు ప్రీమియం లెక్కలు స్పష్టత ఇవ్వాలి. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో వాతావరణ ఆధారిత బీమా పంట దిగుబడి బీమా ప్రీమియం మొత్తాన్ని రైతులు చెల్లించాల్సిన అవసరం ఉండేది కాదు. అన్నదాతలపై భారం పడకుండా ప్రభుత్వమే ప్రీమియం మొత్తాన్ని చెల్లించింది. అలాగే ఈకేవైసీ సైతం అప్పట్లో ప్రభుత్వమే పగడ్బందీగా పూర్తి చేయించింది. దీంతో రైతులకు ఇబ్బందులు ఉండేవి కావు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతులకు బీమా డబ్బులు సకాలంలో అందేవి. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పటలకు సంబంధించిన ప్రీమియం సొమ్ము అన్నదాతలే చెల్లించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.

ప్రీమియం కట్టుకోలేం-బసవరాజు, రైతు

పంటల బీమాకు ప్రీమియం కట్టుఉనే ఆర్థిక స్తోమత మాకు లేదు. వాతావరణంలో వస్తున్న మార్పులతో పంట నష్టం జరిగితే అప్పుల పాలైపోతాం. కాబట్టి ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లించాలి. గత ఏడాది ఖరీఫ్‌లో కూడా పంటల బీమా ప్రీమియం కట్టుకోలేక చాలా మంది రైతులు నష్టపోయారు. తుఫాన్ వల్ల పటలు నష్టపోయి చాలామంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతుల పరిస్థితిని ప్రభుత్వం పట్టించుకోవాలి.

**వంట నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నాం- జిలాన్‌బాషా, ఏఓ, హాలహర్వి**

మండలంలోని అన్ని గ్రామాల్లో పంట నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నాం. రబీ పంట నమోదు చేయడం జరుగుతుంది. పంటలకు సంబంధించిన బీమా ప్రీమియం గురించిప్రపభుత్వం నుంచి ఎలాంటి నిబంధనలు రాలేదు. పంటల బీమా ప్రీమియంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. రైతులు పంట నమోదు చేసుకోవాలి.

## ఘనంగా భగవాన్ సత్యసాయి శత జయంతి.. జన్మదిన వేడుకలు

**ఆదోని, నవంబర్ 23 ప్రభాతవార్త:** భగవాన్ సత్యసాయి సేవలను నేటి తరం యువత స్ఫూర్తి తీసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జి) కొండయ్య పేరొన్నారు. ఆదివారం పట్టణం లోని శ్రీ గంగాభవాని ఆలయం పరిసరంలోని సాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ సత్యసాయి శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి భగవాన్ సత్యసాయి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ



సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ...భగవాన్ సత్యసాయి బాబా వారు చేసిన మానవతా సేవలు, ఆయన ఆచరణలో చూపిన సేవా తత్వం నేటి తరం యువతకు గొప్ప ప్రేరణ. సామాజిక సేవ, పరస్పర సహకారం, ప్రేమ-కరుణ వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థ సభ్యులు శ్రీనివాస మూర్తి, తహశీల్దార్ (ఇంచార్జి) బాబు, మున్సిపల్ కమిషనర్ (ఇంచార్జి) నాసిర్ ఉసేన్, రెవెన్యూ , మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## లోక కల్యాణం కోసం పల్లకీ ఉత్సవం

**: శ్రీశైలంప్రాజెక్టు,నవంబరు23, ప్రభాతవార్త**



లోక కల్యాణం కోసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## గుంటూరులో డిసెంబర్ 13న మెగా జాబ్‌మేళా

**: బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు**

**ఆత్మకూరు,నవంబర్23,ప్రభాతవార్త:** నిరుదో ్యగ యువతకు ఉదో ్యగాలు కల్పించడానికి బ్రాహ్మణ సమాఖ్య ముందుకు రావడం సంతోషం అని శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాబ్‌మేళా పోస్టరులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరంద్రమోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో గుంటూరులో డిసెంబర్ 13న మెగా జాబ్‌మేళా అన్ని వర్గాల నిరుద్యోగులకు అవకాశం కల్పిస్తున్నారని నిరుదో ్యగులు ఈ అవకాశాని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం అడ్వైసరి కమిటి మెంబర్ కే.రంగనాధ శర్మ, ప్రధాన కార్యదర్శి హెచ్‌కే మనోహార్‌రావు, కరివేన మాజీ ఎంపిటీసీ కైప శంకర్ శర్మ, సమాఖ్య ఆత్మకూరు కన్వీనర్ జి.సుదర్శన్ శర్మ, ఉపాధ్యాక్షులు ఇస్కాల సురేష్ కుమార్, కార్యనిర్వహక కార్యదర్శి కల్లె చంద్రశేఖర్ శర్మ, మెంబర్షిప్ కన్వీనర్ హెచ్‌కె రాజశేఖర్‌రావు, సంబరాజు, దుర్గ ప్రసాద్, పి.సుందరరామ శర్మ, జి.సత్యనారాయణ శర్మ తదితరులు పాల్గోన్నారు.

## రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ను కలిసి ఎమ్మేల్యే కేఈ శ్యామ్‌కుమార్



**పత్తికొండ,నవంబరు 23,ప్రభాతవార్త:** జాతీయ బీసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యను పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ హైదరాబాద్‌లో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతు బీసీ ల సమస్యల గురించి లాగే రిజర్వేషన్లపై చట్ట సభల్లో పోరాటం కొనసాగించాలని ఆయన దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ బీసి సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు వై.నాగేశ్వర్‌రావు యాదవ్, ట్రైబల్ వెల్ఫేర్ అడ్వైజర్ కౌన్సిల్ మెంబరు పి.వెంకటపతి, తెలుగురైతు సంఘం రాష్ట్ర నాయకులు నరసింహాచౌదరి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోక్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు,

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**– వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార ్యదర్శి భూమా కిశోర్‌రెడ్డి**



**ఆళ్లగడ్డ, నవంబరు 23, ప్రభాతవార్తః** అధికవర్షాల వల్ల నష్టపోయిన మొక్కజొన్న అరటి, మినుము తదితర రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిశోర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులను తమ గారడి మాటలతో మోసం చేస్తుంది తప్ప వారి గోడు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌ను కలువడం తప్ప సాధించింది ఏమి లేదని విమర్శించారు. రైతులక నష్టపంట నష్టం లేదు, కొనుగోలు కేంద్రాలు లేవు అన్ని బూటకపు మాటలే అన్నారు. ఇప్పటికైనా చిత్తశుద్దితో నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని ఆయన కోరారు.